క్లుప్తంగా

గోపాలపట్నం సీఐ బాధ్యతల స్వీకరణ



విధుల్లో చేరిన సీఐ సంతోష్ కుమార్

గోపాలపట్నం: గోపాలపట్నం సీఐగా ఎ. సంతోష్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాలపట్నంలో నేర నియంత్రణకు కృషి చేస్తానని తెలిపారు. సింహాచలం దేవస్థానంలో జరిగే ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రత్యేకంగా శ్రద్ధ చూపిస్తామని చెప్పారు. గంజాయి, ఓపెన్ డ్రింకింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలను నిరోధించే విధంగా ప్రణాళికలు చేస్తామన్నారు. కాగా ఈయన 2009 బ్యాచ్‌లో ఎస్ఐగా చేరారు. గతంలో 3వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పని చేశారు. ఆ సమయంలో పదోన్నతి పొందారు. నగరంలోని పలు స్టేషన్లలో పని చేశారు. సీఐడీ, విజిలెన్స్ విభాగాల్లో పని చేసిన అనుభవం ఉంది.

అభాగ్యులకు భోజనాల పంపిణీ

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలోని ఫుట్‌పాత్, బస్టాప్‌ల వద్ద భిక్షాటన చేసుకుంటున్న వారికి 61వ వార్డుకు చెందిన సామాజికసేవా కార్యకర్త కాకి సంతోష్ శుక్రవారం భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా నేడు భోజనం ప్యాకెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి నెలా తన సంపాదనలో ఇలా పేదలకు తోచిన సాయం అందిస్తానని వివరించారు.

మాదక ద్రవ్యాల జోలికి పోవద్దు



మాట్లాడుతున్న బ్రహ్మకుమారి సింధూ

మల్కాపురం: యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని.. ఎంచుకున్న మార్గాన్ని చేరే వరకు విశ్రమించరాదని బ్రహ్మకుమారి (శ్రీహరిపురం)సంస్థ నిర్వాహకురాలు సింధూ అన్నారు. స్థానిక ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల అనర్థాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల జోలికి వెళ్తే జీవితం సర్వనాశనం అవుతుందన్నారు. కుటుంబానికి కూడా చెడ్డ పేరు వస్తుందని చెప్పారు. మంచి స్నేహితులతో ఉంటే జ్ఞానం వృద్ధి చెందుతుందన్నారు. సేవ,జ్ఞానం,ఉన్నత చదువు అంశాలపై ముందుకు సాగాలన్నారు.

వైద్యుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మహారాణిపేట : వైద్య ఆరోగ్య శాఖలో పలు విభాగాలకు చెందిన వైద్యుల పోస్టులు భర్తీ చేస్తున్నారు. పలు మెడికల్ ఆఫీసర్ పోస్టులు కాంట్రాక్ట్, మెరిట్, రిజర్వేషన్ల ప్రకారం భర్తీ చేస్తున్నట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ పోస్టులను భర్తీ చేస్తున్నామన్నారు. http://visakha patnam.nic.in నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు విద్యార్హత నకలు కాపీని ఈనెల 8వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. ఇతర వివరాలు వెబ్‌సైట్‌లో చూడాలని తెలిపారు.

ఖైదీ రాజాచంద్ర మృతిపై 7న విచారణ

తగరపువలస: తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా బండ్లగూడకు చెందిన ఖైదీ యడ్ల రాజాచంద్ర (41) ప్రభుత్వ మెంటల్ కేర్ ఆస్పత్రి చికిత్స పొందుతూ ఈ ఏడాది మార్చి 9న మృతి చెందినట్టు వైద్యాధికారులు నిర్ధారించారు. దీంతో రాజాచంద్ర మృతిపై భీమిలి ఆర్డీవో ఎస్.భాస్కరరెడ్డిని విచారణ అధికారిగా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున నియమించారు. ఈ నెల 7న భీమిలి ఆర్డీవో భాస్కరరెడ్డి తన కార్యాలయంలో ఉదయం 11 గంటలకు విచారణ నిర్వహించనున్నారు. రాజాచంద్ర మృతిపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే విచారణకు హాజరై మౌఖికంగా లేదా లిఖితపూర్వకంగా తెలియచేయాలని భాస్కరరెడ్డి ఓ ప్రకటనలో కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో భద్రత



మందులు అందిస్తున్న బెహరా భాస్కరరావు

వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి

సింధియా: రాష్ట్ర ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. జీవీఎంసీ 62వ వార్డు త్రినాథపురం సచివాలయ పరిధిలో శుక్రవారం వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రతకు సీఎం వైఎస్ జగన్ అనేక విధాలుగా కృషి చేస్తున్నారన్నారు. అనేక వ్యాధులను వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చి వైద్య చికిత్సకు ఎంత ఖర్చు అయినా ప్రభుత్వమే భరించే విధంగా వైద్య విధానంలో సమూల మార్పులు తీసుకువచ్చారన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు సంబంధించిన బిల్స్‌ను సైతం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తిరిగి పొందే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. వైద్య శిబిరానికి హాజరైన ప్రజలకు ఆడారి ఆనంద్‌కుమార్ సహకారంతో భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు భోగవిల్లి నాగభూషణం, భీశెట్టి గణేష్, జీవీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది, వైద్యారోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆనంద్‌కుమార్, కార్పొరేటర్ లక్ష్మణరావు

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

గోపాలపట్నం: ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు అన్నారు. జీవీఎంసీ 92వ వార్డు వెంకటాపురంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని నిత్యం సమీక్షించే విధంగా రూపొందించారన్నారు. దీని వల్ల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. శిబిరానికి వచ్చిన వారికి నిపుణులైన వైద్యులు పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. దీర్ఘ కాలిక వ్యాధి గ్రస్తులకు ఉన్నత వైద్యం అందించే విధంగా ఆరోగ్య కార్యదర్శులు, వలంటీర్లు పర్యవేక్షిస్తారన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు వరలక్ష్మి, నాయకులు కంపర రామకృష్ణ, శంకర్, కంపర సత్తిబాబు, కంపర కోటేశ్వరరావు, కె. రాజ్యలక్ష్మి, దవళ మోహన్, నాగేశ్వరరావు, మహాలక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇష్టానుసారం పార్కింగ్ చేస్తే చర్యలు



గోపాలపట్నం రైల్వే స్టేషన్ వద్ద నోపార్కింగ్ నోటీసు రాయిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు

గోపాలపట్నం: గోపాలపట్నం రైల్వే స్టేషన్ వద్ద రహదారిపై ఇష్టానుసారం వాహనాలు పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు అన్నారు. వాహనాల పార్కింగ్ వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండడంతో ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. శ్మశాన వాటిక జంక్షన్ నుంచి కొత్తపాలెం రోడ్డులో రైల్వే స్టేషన్ వద్ద వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ఈ రోడ్డులో రాకపోకలు చేసే వాహనదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ట్రైన్ వచ్చే సమయంలో ఇక్కడి పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది. పరిస్థితి గమనించిన గోపాలపట్నం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు సిబ్బందితో నోపార్కింగ్ బోర్డులు పెట్టించారు. ఈ నోటీస్ ఉన్న ప్రాంతానికి వంద మీటర్ల వరకు వాహనాలు నిలపరాదని, నిలిపితే ఫైన్లు విధిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానికులకు అవగాహన కల్పించారు.

క్రీడలతో మనో వికాసం



క్రీడాకారులను సత్కరిస్తున్న జై భీమ్ బాక్సింగ్ సభ్యులు

సింధియా: విద్యతో పాటు పిల్లల మనో వికాసానికి క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని షిప్‌యార్డ్ ఐఎన్‌టీయూసీ ఎస్సీసెల్ సెక్రటరీ శామ్యూల్ అన్నారు. జై భీమ్ బాక్సింగ్ క్లబ్ 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించిన ర్యాలీలో ఆయన ప్రసంగించారు. క్లబ్‌లో తర్ఫీదు పొందుతూ రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడం అభినందనీయమన్నారు. ఇటీవల స్పోర్ట్ కోటాలో ఉద్యోగం సంపాదించిన ఉపేంద్రతో పాటు అంతర్జాతీయ స్థాయిలో ఆడిన లీలాప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు.యారాడ బస్‌స్టాప్ నుంచి చింతల్లోవ గ్రామం వరకు సుమారు 3 కిలోమీటర్లు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జై భీమ్ బాక్సింగ్ యూత్ అధ్యక్షులు గుడాల ఈశ్వరరావు, కార్యదర్శి అనపర్తి సైదాసుదర్శన్, గణేష్‌రాబిన్, బండారు ప్రతాప్, గిరి తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణపై అవగాహన



ప్రజలకు సూచనలిస్తున్న పోలీస్ అధికారులు

కంచరపాలెం: నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ ఆదేశాల మేరకు శుక్రవారం 55వ వార్డు కంచరపాలెం పరిధి యల్లబిల్లివారి వీధి, జోగారావు నగర్ ప్రాంతాల్లో సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కంచరపాలెం లా అండ్ ఆర్డర్ సీఐ ఎన్.సాయి సైబర్ నేరాలు, దొంగతనాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. దుకాణ సముదాయాలు, ఆటో స్టాండ్‌లు, అపార్ట్‌మెంట్లు, దేవాలయాలు, చర్చిలు, సంఘాల భవనాలకు కచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై వ్యాపారులు జాగ్రత్తగా ఉండాలన్నారు. కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు మాట్లాడుతూ ప్రజలు, వాహన చోదకులు ట్రాఫిక్ రూల్స్ విధిగా పాటించాలన్నారు. బీఆర్‌టీఎస్ రహదారిలో ట్రాఫిక్ నియంత్రణకు భద్రత ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో దళిత నాయకురాలు డాక్టర్ ఈతలపాక సుజాత, ఈశ్వరరావు, రాంబాబు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా ఓటర్ల నమోదు ప్రక్రియ



మాట్లాడుతున్న బెహరా భాస్కరరావు



సమావేశంలో పాల్గొన్న బీఎల్‌ఏలు, నాయకులు

గోపాలపట్నం: ఓటర్ల నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు సూచించారు. మర్రిపాలెం వుడా లేఅవుట్‌లోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం బీఎల్‌ఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తరపున ఓటర్ వెరిఫికేషన్ చేయాలని, అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయాలన్నారు. కొత్త ఓటర్లను నమోదు చేయించాలని సూచించారు. ఇప్పటికే టీడీపీ నాయకులు దొంగ ఓట్లను నమోదు చేస్తున్నారని, వాటిపై ప్రత్యే దృష్టి పెట్టాలన్నారు. వెరిఫికేషన్‌ను వార్డు స్థాయి నాయకులు పర్యవేక్షించాలని, సమస్యలు ఏమైనా ఉంటే వారి ద్వారా పరిష్కరించాలన్నారు. ఆ స్థాయిలో పరిష్కారం కాకపోతే వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఇన్‌చార్జి దృష్టికి తీసుకురావాలని చెప్పారు. వార్డుల వారీగా ఓటర్ లిస్టులను, ఫార్మ్-6, ఫార్మ్-7, ఫార్మ్-8 దరఖాస్తులను బీఎల్ ఏలకు, క్లస్టర్ ఇన్‌చార్జులకు అందించారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షులు అప్పలస్వామి నాయుడు, గుణిశెట్టి శ్రీనివాసరావు, అయితంశెట్టి గోపాలకృష్ణ, నమ్మి వెంకటకృష్ణమూర్తి యాదవ, ఆడారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌ఏలకు దిశానిర్దేశం

మల్కాపురం: జీవీఎంసీ 59వ వార్డు నక్కవానిపాలెంలోని వైఎస్సార్‌సీపీ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం 7 వార్డుల పరిధి బూత్ లెవల్ ఏజెంట్(బీఎల్‌ఏ)లతో సమావేశం నిర్వహించారు. పార్టీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కర్‌రావు పాల్గొని మాట్లాడారు. త్వరలో ఓటర్ల జాబితా వెలువడనుందని, అందులో ఎటువంటి అవకతవకలు ఉంటే.. వెంటనే బీఎల్‌ఏలు స్పందించాలన్నారు. తమ పరిధిలో 18 ఏళ్లు దాటిన వారిని గుర్తించి వారికి ఓటు హక్కు కల్పించేలా కృషి చేయాలన్నారు. దొంగ ఓట్లను పలువురు చేర్చే అవకాశాలు ఉండవచ్చని, అలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎవరైనా దొంగ ఓట్లు నమోదు చేయిస్తే తక్షణం తమకు సమాచారమి, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారిపై చర్యలు తీసుకునేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్, 62వ వార్డు కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావు, నాయకులు జీవీఎస్ఎన్ రాజు, సోమాదుల సురేష్, భోగవల్లి నాగభూషణం, కొల్లి నూకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



59వ వార్డు బీఎల్‌ఏల సమావేశంలో పాల్గొన్న బెహరా భాస్కర్, బద్రీనాథ్ తదితరులు

ఘనంగా చందనోత్సవం



చందనోత్సవంలో పాల్గొన్న ముస్లింలు

మర్రిపాలెం: జీవీఎంసీ 53వ వార్డు జాకీర్ హుస్సేన్ నగర్ మస్జిద్- ఈ- అల్ ఖదీర్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్యార్వీ షరీఫ్ చందనోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక ముస్లింలు వేకువజామున ప్రత్యేక నమాజ్ ఆచరించారు. అనంతరం మసీద్ ప్రాంగణంలో ఖురాన్ పఠించారు. మర్రిపాలెం హుస్సేన్‌నగర్ తదితర ప్రాంతాల్లో చందనోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆ ప్రాంతంలోని హజ్రత్ గోస్ పాక్ నిషానీ వద్ద పుష్పగుచ్ఛాలతో చాదర్(పవిత్ర వస్త్రం) సమర్పించారు. కార్యక్రమాన్ని మసీద్ కమిటీ అధ్యక్షుడు మున్నా, కార్యదర్శి వలీ, నూరి, బాషా తదితరులు పర్యవేక్షించారు.

గోడ కూలి కార్మికుడి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు



సూర్యనారాయణ మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ విజయకుమార్

సీతమ్మధార: రోడ్డు విస్తరణ పనుల సమయంలో గోడ కూలిన ఘటనలో ఒక కార్మికుడు మృతి చెందగా.. మరొకరు గాయపడ్డాడు. ఫోర్త్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలిలా.. విజయనగరం జిల్లా రాజాం, వేపాడ ప్రాంతాలకు చెందిన బండి సూర్యనారాయణ(53), తాతారావు(59)లు 30 ఏళ్ల కిందట విశాఖకు వలస వచ్చి కూలి పనులు చేసుకుంటూ ఎస్‌పీడీ దుర్గానగర్‌లో నివసిస్తున్నారు. అక్కయ్యపాలెం వేణుగోపాల స్వామి ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. శుక్రవారం అక్కడ వీరిద్దరూ కలిసి పనిచేస్తున్న సమయంలో క్రైన్‌తో ప్రహరీ గోడ తీశారు. అది ఇద్దరిపై కూలిపోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో బండి సూర్యానారాయణ మృతి చెందాడు. తాతారావును 108లో కేజీహెచ్‌కు తరలించారు. ఘటనా స్థలానికి సీఐ విజయకుమార్, సిబ్బందితో కలిసి వెళ్లి పరిశీలించారు కేజీహెచ్‌లో సూర్యనారాయణ మృతదేహాన్ని సీఐ పరిశీలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

అటల్ టింకరింగ్ ల్యాబ్ ఆకస్మిక తనిఖీ

మధురవాడ: కొమ్మాది రిక్షా కాలనీలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను స్టేట్ అటల్ టాస్క్ ఫోర్స్ బృందం శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసింది. బృందంలో అధికారులు ఎస్.వి. రమణ, జిల్లా సైన్స్ ఆఫీసర్ కె.ప్రసాద్, సీహెచ్ గిరిప్రసాద్ పలు అంశాలు పరిశీలించి, ప్రాజెక్టుల గురించి తెలుసుకున్నారు. ల్యాబ్ పరిశీలించి, విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి, సరైన సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. మారథాన్, ఇన్నోవేషన్‌లో పాల్గొన్న విద్యార్థినులు, వారి ప్రాజెక్టుల గురించి ఆరా తీశారు. హెల్త్ కోటులో భాగంగా ప్రాజెక్టు నిర్వహించిన 10వ తరగతికి చెందిన సౌజన్యతో మాట్లాడి, ప్రాజెక్టు గురించి తెలుసుకున్నారు. విద్యార్థినుల అవార్డులు, సర్టిఫికెట్లను, ల్యాబ్ రికార్డు నగదు లావాదేవీలను తనిఖీ చేశారు. వర్కుషాపులు, బూట్ క్యాంపులు, రికార్డులు పరిశీలించారు. ఐఎఫ్‌పీ ప్యానెల్ ద్వారా క్లాసులు నిర్వహిస్తూ వాటిని రికార్డు చేయాలని తెలిపారు. వ్యక్తిగత ల్యాబ్ రికార్డులు నిర్వహిస్తూ 15 రోజులకు ఒక్కసారి సంబంధిత అధికారి చేత వెరిఫికేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.నాగమణి, అటల్ ల్యాబ్ ఇన్‌చార్జి శ్రీకాంతి, సైన్స్ టీచర్లను అభినందించారు.

జాబ్‌మేళాలో 81 మందికి ఉద్యోగాలు



ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులతో ఎంప్లాయిమెంట్ అధికారి సుబ్బిరెడ్డి

కంచరపాలెం: స్థానిక జిల్లా ఉపాధి కార్యాలయంలోని నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సిహెచ్.సుబ్బిరెడ్డి(క్లరికల్) తెలిపారు. సుమారు 8 ప్రైవేటు లిమిటెడ్ కంపెనీల్లో 305 ఉద్యోగ ఖాళీల భర్తీకి జరిగిన ఇంటర్వ్యూల్లో 186 మంది అభ్యర్థులు హాజరు కాగా.. 81 మంది ఎంపికైనట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. వారికి సుబ్బిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు పలు కంపెనీల్లో ఉద్యోగావకాశాల కల్పనకు ఎంతో కృషి చేస్తోందని ఆయన అన్నారు. నిరుద్యోగులు జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సాంకేతికత వినియోగంలో ముందంజ

సింహాద్రి వెండర్ మీట్‌లో వక్తలు



సింహాద్రి ఎన్టీపీసీ వెండర్ మీట్‌లో పాల్గొన్న ప్రతినిధులు

పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో శకుంతలం ఆడిటోరియంలో విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్-2023లో భాగంగా శుక్రవారం వెండర్ మీట్‌ను నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంస్థ నుంచి 50 మంది విక్రేత ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (వెస్ట్-2) సి.శివకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మీట్ వెండర్ల సమస్యలను అంచనా వేశారు. వివిధ పీఎస్‌యూల్లో సాంకేతికతను ఉపయోగించడంలో ఎన్టీపీసీ ముందంజలో ఉన్నందుకు సింహాద్రి ఎన్టీపీసీ ప్రతినిధులను అభినందించారు. ఈ సమావేశంలో యూఎస్ఎస్‌సీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.కుందు, చీఫ్ జనరల్ మేనేజర్ యు.హెచ్.గోఖే పాల్గొన్నారు. సింహాద్రి ప్రాజెక్టు హెడ్ సంజయ్‌కుమార్ సిన్హా, వీపీజీ చీఫ్ జనరల్ మేనేజర్ బి.రామారావు, డీజీఎంలు, ఉద్యోగులు హాజరయ్యారు.

25 నుంచి వైజాగ్ జూనియర్ థియేటర్ ఫెస్ట్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మావూరి వెంకటరమణ, కంకటాల మల్లిక్ తదితరులు

బీచ్ రోడ్డు: చిన్నారుల్లో కళాత్మకమైన ఆలోచనలు పెంపొందించేందుకు లిట్ లాంటర్న్ ఫర్ కల్చర్ అండ్ లిటరేచర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ నుంచి మూడు రోజుల పాటు వైజాగ్ జూనియర్ థియేటర్ ఫెస్ట్‌ను నిర్వహించనున్నట్టు సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు ఫెస్ట్ పోస్టర్‌ను శుక్రవారం సిరిపురంలోని ఒక హోటల్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మావూరి మాట్లాడుతూ కొన్నేళ్లుగా చిన్నారుల కోసం వివిధ ఫెస్టులు నిర్వహించామన్నారు. ఈ ఫెస్ట్ తొలిసారిగా తెలుగులో ఏర్పాటు చేస్తున్నామన్నారు. కంకటాల మల్లిక్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. మూడు రోజుల పాటు జరిగే ప్రదర్శనలకు తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకొని రావాలని కోరారు. నిర్వాహకురాలు సంధ్య మాట్లాడుతూ సిరిపురంలోని వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో నిర్వహించే ఈ ఫెస్ట్‌లో ఆర్కే నారాయణ్ రచించిన మాల్గుడి డేస్ కథ, ముంబయికు చెందిన కళాకారులతో తారాస్ ట్రియో, హైదరాబాద్‌కు చెందిన బృందంతో భూమికా థియేటర్స్ ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ ప్రదర్శనలకు సంబంధించిన టిక్కెట్లు సిరిపురంలోని తనిష్క్ షోరూంలో అందుబాటులో ఉంటాయన్నారు. 27న ఏర్పాటు చేసే తెలుగు ప్రదర్శనకు జీవీఎంసీ స్కూళ్ల విద్యార్థులకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రియా ఉప్పలపాటి, సోనాల్ సర్దా, మాణిక్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడి మృతి

తాటిచెట్లపాలెం: విశాఖ రైల్వేస్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి మరణించినట్లు గవర్నమెంట్ రైల్వే పోలీసులు తెలిపారు. వివరాలిలా.. రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం నంబర్ 4లో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. ఇతడి వద్ద ఏ విధమైన ఆధారాలు లేవు. వయసు సుమారు 65-70 ఏళ్లు ఉంటుంది. తెలుపు రంగు ఫుల్ హ్యాండ్స్ షర్ట్, గ్రే కలర్ ఫుల్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీలో భద్రపరిచారు.

9 నుంచి శాంతి సద్భావన పాదయాత్ర



పోస్టర్ ఆవిష్కరిస్తున్న డి.వి.సూర్యారావు, పిల్లా వెంకట రమణమూర్తి

సీతంపేట: ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), వంద విదేశీ తెలుగు సంఘాల ఆధ్వర్యంలో వందే విశ్వమాతరం పేరిట 100 దేశాల్లో శాంతి సద్భావన యాత్రకు శ్రీకారం చుట్టారని సాహితీ విమర్శకుడు డి.వి.సూర్యారావు అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం స్థానిక పౌరగ్రంథాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తానా సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ సారథ్యంలో ఈ నెల 9న శాంతి సద్భావన యాత్ర ప్రారంభమవుతుందన్నారు. 2023-25 మధ్యకాలంలో రెండేళ్ల పాటు 100 దేశాల్లో 130కి పైగా సభలు జరుగుతాయని వెల్లడించారు. సాహిత్యం ద్వారా సామాజిక చైతన్యం, మానవీయ విలువలు పెంపొందింపజేయడం, ప్రకృతి రక్షణ, పర్యావరణ పరిరక్షణ, విశ్వశాంతి, సౌభ్రాతృత్వం తదితర లక్ష్యాలతో ఈ యాత్ర సాగుతుందన్నారు. పిల్లా వెంకటరమణమూర్తి, శేఖరమంత్రి ప్రభాకర్, చిన సూర్యనారాయణ, భాగవతుల సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

PUBLIC NOTICE

My Client Sri Netti Gowri Vijay Kumar, S/o Suri Babu, aged 28 years, R/at D.No. 58-20-17/1, Butchirajupalem, Visakhapatnam, and instructed me to issue this general notice informing the general public that, my client intends to purchase the below mentioned Schedule Property from Mohammed Ilias S/o Late Abdul Waheed, aged 48 years, R/at D.No. 45-54-5, Shiva Apartment, Abid Nagar, Akkayyapalem, Visakhapatnam-16 and he executed the agreement on 28-07- 2023, regarding the said schedule property and he acquired the property under registered sale deed vide document No.1053/2010, dated 17-05-2010, from Smt. Nai Munnisa Begum.

Hence any person having objections, claim, interest over the below said property may inform me or my client within 10 days from the date of this publication, failing which my client will treat that there are no objections and proceed with the sale transaction.

SCHEDULE PROPERTY

The vacant site property situated at Visakhapatnam Dist, S.R.O. Goplalapatnam limits, Venkatapuram Village, Kothapalem area, Survey No. 208/2A, 2B, Plot No.37, total extent 200 Sq. Yards or 167.226 Sq. Mtrs, within the limits of Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam and bounded as follows:-

East : Plot No.38, South: 30 Feet Road, West : Plot No.36, North: Plot No.32 .

CHINTAGUNTI RAMANA, M.Com, LLB
ADVOCATE
D.No.49-44-6/3, Flat No.101,
Laxmi Residency, Chinnuru, Akkayyapalem,
VSP. Cell: 6302885569, 9440448250

మందుబాబులకు భారీ జరిమానా

పెందుర్తి: మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి కోర్టు భారీ ఎత్తున జరిమానాలు విధించింది. ఒకరికి జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. పెందుర్తి ట్రాఫిక్ విభాగం సబ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెందుర్తి కూడలి, చినముషిడివాడ, నాయడుతోట, వేపగుంట ప్రాంతాల్లో గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. 23 మంది వాహనదారులు మద్యం సేవించి నడపడంతో వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వారిని శుక్రవారం నగరంలోని జుడీషియల్ మెజిస్ట్రేట్ అండ్ సెకండ్ క్లాస్ ఎక్సైజ్ కోర్టులో హాజరు పర్చగా 23 మందికి కలిపి రూ.5,28,000 జరిమానా విధించారు. సుజాతనగర్‌కు చెందిన ముద్దాడ అప్పన్న అనే వ్యక్తికి మూడు రోజులు జైలు శిక్ష, రూ.100 జరిమానాను జడ్జి విధించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

సిబ్బంది సహకారంతో ఏదైనా సాధించవచ్చు



బదిలీపై వెళ్తున్న సీఐ సింహాద్రినాయుడిని సత్కరిస్తున్న ఎస్ఐ, సిబ్బంది

సీతమ్మధార: తోటి సిబ్బంది సహకరిస్తే సాధించలేనిదంటూ ఏదీ ఉండదని బదిలీపై వెళ్తున్న ద్వారకా సీఐ సిహెచ్.సింహాద్రినాయుడు అన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా శుక్రవారం ఆయనను ఎస్ఐలు ధర్మేంద్ర, అప్పలరాజు, సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. బాధ్యతగా విధులు నిర్వహిండమే సింహాద్రినాయుడి ధ్యేయమని సిబ్బంది కొనియాడారు. అనంతరం సీఐ సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఎయిర్‌పోర్టు ఇమిగ్రేషన్ సీఐగా బదిలీ అయ్యారు. శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరిస్తారు. కార్యక్రమంలో స్టేషన్ రైటర్ శ్రీనివాసరావు, రమణ మూర్తి, ఏఎస్ఐలు ప్రసాద్, సీతామహాలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.